

# ప్రతిజ్ఞ


బద్దారి నరసింహం

నాకు శకునాల్లో నమ్మకంలేదు.

లేకలేక పట్నంకు ప్రయాణం కడితే గడపలోంచి కాలు బయట పెట్టగానే ఎదురైన పిల్లి, అందులోనూ కరిగించిన తారు పీపాలో మునిగి లేచినట్లున్న నల్ల పిల్లి దారి కడ్డంగా పరుగెత్తడంతో రెండో కాలు గడప దాటడానికి కాస్త వెనక ముందు లాడింది.

అప్పుడెప్పుడో చదివిన పిట్ట జ్ఞాపకమొచ్చింది. వెనకటి కెవడో చాకలాడు కాశికి బయలుదేరుతూండగా దారికడ్డంగా కుక్క పరిగెత్తిందట. వెంటనే ఎదురుగా వస్తున్న ఓ బ్రాహ్మణున్నాపి "ఏమండీ! కుక్క కుడి నుంచి ఎడమకు వెళితే మంచిదా! ఎడమ నుంచి కుడికి వెళితే మంచిదా!" అని అడిగాట్ట. తొందర పని మీద వెళుతున్న ఆ బ్రాహ్మడికి కోపమొచ్చి "మీద బడి కరవకుంటే మంచి" దని చెప్పి చక్కా పోయాట్ట.

అలాగే ఉంది నా వ్యవహారం. "ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడా ఇటువంటి ఆలోచన్లేమిటి?" అనుకుని తొందర తొం



వరంగా బస్సు స్టాండు చేరుకున్నాను.

"ఎక్కడికండీ మీరు వెళ్ళేది?" ఎవరో పలకరించారు. తెలిసిన ముఖంలా లేదు. కొందరి కదో అలవాటు. పని వున్నా లేకున్నా అదేపనిగా మాట్లాడేస్తూంటారు. ఆ బాపతే అనుకున్నా. పైగా పెద్ద మనిషి లాగున్నాడు. బదులు చెప్పకపోతే బాగుండదనుకుని "హైదరాబాదు కండీ" ముక్తసరిగా చెప్పి ఊరుకున్నాను.

"నేనప్పుడే అనుకున్నా మీరు హైదరాబాద్ వెళ్ళేవారే నని, నేనూ అక్కడికే పోతున్నాను" ఇదేంటి ఇలా వెంటాడూ, ఎవరడిగా రితన్ని అనుకున్నాను. "ఇప్పుడు టైమెంతయింది?" అతనే అడిగాడు కానే హాగి.

"పది ముప్పయ్"

"పది ముప్పయ్యే! నే నప్పుడే అనుకున్నా కనీసం ఓ అరగంటన్నా లేటుంటుం దని. బస్సులు సరియైనవేళకొస్తే ఈ దేశం ఇట్లా ఎందుకు తగులడుద్ది?" అన్నాడు. బస్సులు లేటుగా రావడానికి దేశమిలా తగలడ్డానికీ (ఆయన దృష్టిలో ఎలా తగలడిందో) లింకె ఏమిటో నాకు బోధపళ్లా.

"ఔనండీ! సరిగ్గా సెలవిచ్చారు" నాకు తెలీకుండానే అనేశా నప్రయత్నంగా — టిక్కెట్టుందో లేదో నని జేబులోంచి తీసి చూసుకుంటూ.


"మీరు రిజర్వేషన్ చేయించినట్లు న్నారు" అ స్తమానం ఏదో ఒకటి మాట్లాడ్డం ఆ పెద్దమనిషి తత్వమనుకున్నాను.

"ఔను. ప్రొద్దున్నే మా అబ్బాయిని పంపి రిజర్వు చేయించుకున్నాను."

"నేనప్పుడే అనుకున్నా మీరు తప్పకుండా రిజర్వు చేయించుంటారని" నేనదేం వినిపించుకోటం లేదు. దూరంగా బస్సు వస్తున్నట్లగుపించింది. చేతిలో సూట్ కేస్ సర్దిపట్టుకున్నాను. బస్సు వచ్చేలోపల ఆదరా బాదరా డజన్ అరటిపళ్ళు కొనుక్కున్నాను, ఎందుకైనా మంచిదని.

దిగేవాళ్ళని దిగనీకుండా ఎక్కేవాళ్ళు తోసుకెళుతున్నారు పైకి. రిజర్వేషన్ చేయించాను గదా అని తొందరపడకుండా కాస్త దూరంలో నిలబడి చూస్తున్నాను. ఆ పెద్ద మనిషి మహ యాతన పడుతున్నాడు తొందరగా ఎక్కాలని. ఆ కండక్టర్ అందర్నీ క్రిందకు తోసేసినంత పని చేశాడు. దిగేవాళ్ళు దిగేదాకా ఎవర్నీ ఎక్కనీటంలేదు. కిక్కురుమనకుండా పెద్దమనిషి నావద్దకొచ్చి "నేనప్పుడే అనుకున్నా ఈ రోజు రద్దీ బాగా ఉంటుందని. చూడండి. మీరూ చూస్తున్నారుగా .... వీళ్ళందరికీ తేరగా బస్సులే దొరికాయా! రైల్లోనూ పోవచ్చుగా. అందరూ కట్టకట్టుకొని ఇక్కడికే రావాలా?" నేనడగకుండా ఉండలేక పోయాను "మరి మీరు రైల్లో వెళ్ళలేకపోయారూ?"

"నేనప్పుడే అనుకున్నా మీ రలా అడుగుతారని. ఏదో తొందరపనుండి ఈ బస్సుకోసం వచ్చాను గాని నేనెప్పుడూ రైల్లోనేగా ప్రయాణించేది" వెధవ నవ




ర్థనా పెధవ గొణుగుడూనూ అనుకున్నా.

ఇంతలో సందడి తగ్గింది. మెల్లగా ఎక్కి నా సీటునెంబరు చూసుకుని కూర్చున్నాను. కిటికీపక్కగా ఉండడం వల్ల హాయిగా ఫీలయ్యాను.

నేనెప్పుడూ సినిమా కెళ్ళినా, ఎక్కడికైనా ప్రయాణం చేసినా ప్రక్క సీటు ఖాళీగా వుంటే కాసేపు జేబురుమాలేసి ఉంచుతాను, ఎవరైనా తెలిసినవారొస్తే పిలవొచ్చని. అది ఇద్దరు కూర్చునే సీటు. అలవాటు ప్రకారం జేబురుమాలు వేసి కూర్చున్నా.

"మీరిక్కడ కూర్చున్నారా?" మళ్ళీ అదే పెద్ద మనిషి. హతోస్మి!! ఇక్కడ కూడా వదిలేట్టు లేడనుకున్నాను.

"నాకు సీటు దొరకలేదండీ చూస్తున్నారుగా, సీట్లన్నీ ఖాళీగా వున్నాయిగాని ఎవర్నడిగినా వచ్చేస్తున్నారంటున్నారు. ఇప్పుడెలా?" అంటూ నా పక్క సీటు మీదున్న కర్చీఫ్ వంక చూస్తున్నాడు. ఎందుకో అతని తీరు చూసి జాలేసింది నాకు

"ఫర్వాలేదు. ఇలా కూర్చోండి" అంటూ జేబురుమాలు తీసేసున్నాను. అతనికో సూట్‌కేసుంది. పైనున్న నా సూట్‌కేసును కాస్త ప్రక్కకు జరిపి ప్రక్కనే తనదీ పెట్టుకున్నాడు.

నెమ్మదిగా ప్రక్కనకూర్చుంటూ "నే నప్పుడే అనుకున్నా ఇలాటిదేదో జరుగుతుందని. రిజర్వేషన్ చేయించరా

అంటే విన్నాడు కాదు మా వాడు........ పెద్దాళ్ళు చెప్పిందానికి పిల్లలు బొత్తిగా విలువ నివ్వరు సుమండీ!" భారతం మొదలెట్టాడు మళ్ళీ! గాలికిపోయే కంపను కాలికి తగిలించుకుంటారంటే ఇదే కాబోలనుకొన్నాను. అంతలో బస్సు కదిలింది. విండు గర్భిణిలా బరువుగా.

' మీ సన్నిహిత్య ఏమైందో తెలుసాండీ! '

"తెలవదు" అన్నాను చిరాకెత్తి.

"పూర్తిగా చెప్పంది మీకు మాత్రం ఎలా తెలుస్తుంది నా పిచ్చిగానీ. ఆఁ కొనండోయ్! పిచ్చంటే గుర్తొచ్చింది. కిందటి నెల్లో మా దూరబ్బంధు వొకాయనకి పిచ్చెక్కింది" "ఇంకా నయం మీకు పట్టిందికాదు" అందామనుకున్నాను. ఆ పెద్ద మనిషి వివరించుకునే మూడ్‌లో లేదు అదేదో లోకంలో ఉండి చెప్పుకు పోసాగాడు. "ఆయన్ని తీసుకెళ్ళి నేనేగా పిచ్చాసుపత్రిలో చేర్పిస్తే" అన్నాడు మహా ఘనకార్య మైనట్లు.

' మంచి పని చేశారు " కనీసం నేను వినే మూడ్‌లో లేనైనా గుర్తించాలా. ఉహుఁ తన ధోరణి తనదే.

"ఏం మంచోలెండి ఒకరి కొకరు ఆ మాత్రం సాయం చేసుకోకపోతే ఎలా చెప్పండి. మిమ్మల్నే చూడండి. మీకీ సీటు గనక ఇవ్వకపోతే నాగతేమయ్యేది? నే వాగిపోవాల్సిందే కదా? ఎంత అన్యాయము వనున్నా. నే నప్పుడే అనుకున్నా లెండి. ఏదో మీలాంటి వారున్నారు. కాబట్టి ఈ కలియుగంలో ధర్మం ఇంకా ఒంటి కాలి మీద నిలిచివుంది. లేకపోతే ప్రపంచ ప్రళయమెప్పుడో జరిగివుండేది కాదు ఉండీ." దగ్గు తెర వచ్చినట్టుంది. నామీంచి వంగి కిటికీలోంచి బయట కుమ్మేశాడు.

తలాతోక లేకుండా కాలికివేస్తే మెడకి మెడకి వేస్తే కాలికి ఏమిటేమిటో చెబుతూంటే ఇక నేను వినటం మానేశాను.

వాగి వాగి అతనూ అలసిపోయినట్టు కాస్త గమ్మునున్నాడు.

బస్సు కాస్త వేగం పుంజుకుంది.

చేతిసంచిలో పెట్టుకున్న అరటి పళ్ళను చూస్తే కడుపులో ఆకలిగా ఉన్నట్టనిపించింది. ఒకటి తీశాను బయటికి.

"నేనప్పుడే అనుకున్నా దగ్గర్లో ఎవరి దగ్గో అరటిపళ్ళున్నాయని. లేకపోతే అలాటి వాస వెందు కొచ్చుద్దీ ఇహి.. హి....హ్హి....ఉహ్హి" మరోసారి లేచి వంగి కిటికీలోంచి ఉమ్మేశాడు "ఏడిసి వట్టుంది జ్యోతిషం' అనుకున్నాను. ఆయన అలా గుడ్లప్పగించి చూస్తూ వుంటే అరటిపండెలా తినను? ఒకటి తీసిచ్చాను. నాకు ఇంకా తినాలని మనసు పీకుతున్నా ఎలాగో ఆపుకున్నాను 'ఈ శనె క్కడ దాపురించిం' దనుకుంటూ.

"ఎలా కొన్నారండీ! రూపాయకి డజను కదూ?"

అడిగాడూ, నేననుకుంటూనే వున్నా

ఏదో ఒక టడగుతాడని. మాటాడకుండా తలమాత్రం ఊపి ఊరుకున్నా 'ఔనన్నట్టు- మాట్లాడితే మళ్ళీ ఏ రామాయణమో వినవలసొస్తుందని.

"నేనప్పుడే అనుకున్నా ధరలు ఆకాశాన్నంటే ఈ రోజుల్లో రూపాయకి కాక పన్నెండణాల కెవడిస్తాడండీ....!"

హాత విధీ! ఏమిటీ గతి!! ఇది పవిగాదనుకుని నాకు నిద్దరొస్తున్నట్టు నటించి ఆవులిస్తూ కళ్ళు మూసుకున్నాను. కాసేపయాక మగతగా నిద్దఃకూడా వస్తున్నట్లే వుంది.

ధన్! ధబ్! ధన్....న్....న్ !!!

మణుగు బరువున్న ఆ పెద్దమనిషి



సూట్‌కేసు అంచెలవారీగా మొదట నా తలమీద, ఆ పిదప మోకాళ్ళమీద, అక్కణ్ణుంచి అరికాళ్ళమీదా పడి ఆగింది, మూత ఊడి.


ఫోన్ : 811 344

పర్సనల్ : 811 388

## "బాటిక్ హౌస్"

ఆకర్షణీయమైన ప్రింటింగ్స్, డైయింగ్స్

సిల్కు, టెరిలిన్, నైలాన్ చీరలమీద

వేయబడును. నవీన పనితనము.

## మోహన్ టెక్స్ట్రయిల్ ప్రాసెసర్స్

185, రాయపేట హైరోడ్డు, మద్రాసు-14

ప్రొప్రయిటరు : E. కుమారస్వామి

"నేనప్పుడే అనుకున్నా ఈ సూట్‌కేసేదో నా కొంప ముంచుతుందని. వద్దని ఎంత మొత్తుకున్నా మా ఆవిడ విన్నది కాదు. బంధువులపిల్లలకి చెరుకుముక్కలు పంపిస్తారుటండీ ఎవరైనా! అవి మరీ ఇన్ని ముక్కలా సూట్‌కేసు నిండుగా... ఇంకా నయం పెట్టె దెబ్బలే తగల్లేదు...." మాదసాగారు చుట్టు పక్కలున్న వారంతా చూసి నవ్వుకుంటున్నారు తమలోతామే.

అరికాలిమంట నెత్తికెక్కింది నాకు. కానీ ఏం చేయగలను. కొంపకున్న కొరివితో తల కాల్చుకోక తప్పటం లేదు. మూణ్ణెల్లు కసరత్తు చేసి మూలనున్న ముసలమ్మను కొట్టినట్లు ఆ పెద్దమనిషి నేమన్నా అంటే నలుగురూ నన్నే అంటారు. గత్యంతరంలేక విషం మ్రింగినట్లు కోపమంతా మ్రింగి ఊరుకున్నా.

మూడు గంటల సేపూ ఆ పెద్దమనిషి చెప్పిన మాటలు, చేసిన చేష్టలూ వ్రాస్తే పిచ్చెక్కి మీరూ చదవడం మానేస్తారు అందుకని నేరుగా హైదరాబాదు కొచ్చేస్తాను.

డిపోలో బస్సు ఆగిందో లేదో "టైమెంతయిందండీ" అడిగాడు మళ్ళీ. అప్పటికలా అడగటం ఇరవై ఐదవసారని నేనంటే మీ రెవ్వరూ నమ్మరనుకుంటా.

ఈ బాధ చెప్తే ఇంతటితో వదిలిపోయేదే గదా అనుకుని టైం చెప్పాను "ఒకటీ నలభై"

"నేనప్పుడే అను.... "

"నేనెప్పట్నించో అనుకుంటున్నా పెద్ద మనిషి బతికి పోయావు. అతన్ని అర్ధాంతరంలో ఆపి నేలా అంటున్నందుకు 'మాశారూ! నేను ఇంట్లోంచి బయల్దేరేటప్పుడు అనుకున్నా ఇవాళ తిప్పకుండా ఏదో మూడుతుందని. ఇంత ఇదిగా మూడుతుందని మాత్రం కల్లో గూడ అను "లేదు" అంటూ వేదాంతంగా వాగుతుండగానే పట్టించుకోక చేయక హడావుడిగా రిక్షాలో కూర్చున్నాను 'టప్' మంటూ (ఏదో) తగిలి గుద్దుకుంది. ముందె బొప్పి తల బొప్పి కట్టింది.

"పిల్లి కాదు గదా ఎలుక అడ్డమైనా సరే ఇప్పట్నించి ప్రయాణాలు వాయిదా వేస్తుంటా" - పోతూపోతూ మనస్సులోనే ప్రతిజ్ఞ బూనాను.

❀

---

'అరేయ్, ఒరేయ్!' అంటూ తండ్రి పరిగెత్తుకొచ్చాడు రెండేళ్ళ కొడుకు దగ్గరికి.

"మనవాడి సామర్థ్యం చూసారండీ? ఈ ఒక్క వారం రోజుల్లోనే ఇరవై గ్రామఫోను రికార్డులు నేలకేసి పగులకొట్టి 'రికార్డు బ్రేక్' చేశాడండీ. నా చిట్టితండ్రి" భార్య వివరించింది మహదానందపడిపోతూ.